TELTEL/2023/88710

తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

www.telanganamuchatlu.in

"నీ అధికారం నన్ను
అణిచివేసినంత కాలం
నా కలం నిన్ను
ధిక్కరిస్తూనే ఉంటుంది"

వరంగల్ సంపుటి : 2 సంచిక : 16 ఆదివారం 22 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

జమిలి ముసుగులో దేశాన్ని కబలించే కుట్ర

- ఏచూరి ఉండివుంటే ఇలంటి వాటిపై పోరాడేవారు
- ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో సిఎం రేవంత్

హైదరాబాద్, (సెప్టెంబర్ 21) : జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబలించాలని

2 లో

అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ

సీతారాం ఏచూరీ

- నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా నడిచిన కమ్యూనిస్ట్
- ఏచూరీతో మాబంధం రక్త సంబంధం
- రవీంద్రభారతి సంస్మరణలో పాల్గొన్న కెటిఆర్



హైదరాబాద్, (సెప్టెంబర్ 21) : అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని బిఆర్ఎస్ నేతల కెటిఆర్ పేర్కొన్నారు. ఓట్ల రాజకీయంలో వెనుకబడినా.. తాము ప్రజల కోసం పోరాటంలో ముందున్నామని చాటిచెప్పిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కేటీఆర్ అన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో

మిగతా 2 లో

మూసీ ప్రక్షాళనలో

మరో అడుగు

- నిర్వాసితులకు డబుల్ ఇళ్లు
- పిల్లిగుడిసల ప్రాంతాన్ని పరిశీలించిన పొన్నం

హైదరాబాద్, (సెప్టెంబర్ 21) : మూసీ నది ప్రక్షాళనలో మరో ముందడుగు పడింది. ఆదివారం నుంచి మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణలను తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. మొదటి విడతగా నదీగర్భంలోని ఆక్రమణలను తొలగించనున్నారు. ఈక్రమంలో పరివాహక ప్రాంతంలోని ప్రజలకు పునరావాసం కల్పించడంపై

మిగతా 2లో...

కాశ్మీర్‌లో మూడు కుటుంబాల పెత్తనం

- వారికి బుద్ధి చెప్పాల్సిన సమయమిదే
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

శ్రీనగర్, (సెప్టెంబర్ 21) : జమ్మూలో మూడు కుటుంబాలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం హింసను ప్రేరేపించాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతు న్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. 1990ల్లో ఇక్కడి సోదరులు

2 లో

బ్యారేజీలో మూడో పడవ కూడా తొలగింపు

విజయవాడ, (సెప్టెంబర్ 21) : ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడి మునిగిన మూడో పడవను అధికారులు ఎట్టకేలకు తొలగించారు. ఇనుప గడ్డర్లతో 2 పడవలను అనుసంధానించి.. అడ్డుపడిన బోటును వెలికితీశారు. చైన్ పుల్లర్లతో ఎత్తి బ్యారేజీ ఎగువకు తరలించారు. 40 టన్నుల బరువున్న ఈ పడవ బ్యారేజీ 69వ గేటు వద్ద ఢీకొని అడ్డుగా మారింది. దీన్ని ప్రస్తుతం ఇంజినీర్లు పున్నమి ఘాట్ వద్దకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. బెకెం ఇన్‌ఫ్రా సంస్థ ఇంజినీర్లు, అధికారులు ఇప్పటివరకు ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన 3 భారీ బోట్లను బయటకు తీశారు.

ఢిల్లీ పగ్గాలు చేపట్టిన అతిషి

నిరాడంబరంగానే..

ఢిల్లీ (సెప్టెంబర్ 21) : దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు.

యథా రాజా తథా పోలీసులు

- రాష్ట్రప్రభుత్వ తీరుపై హరీష్ మండిపాటు

హైదరాబాద్, (సెప్టెంబర్ 21) : తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే..

మిగతా 2లో...

28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- ◆ నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొననున్న ముర్ము
- ◆ రాష్ట్రపతి రాకతో ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష

హైదరాబాద్, (సెప్టెంబర్ 21) : ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా

మిగతా 2లో...



2 లో

తిరుపతి లడ్డూ వివాదం

స్పందించిన

ఆచార్య సత్యేంద్రే దాస్

సంపాదకీయం

అన్యమతస్థులతో అన్యోన్య బంధం

భిన్న మతాలకు చెందినవారు శాంతి సామరస్యాలతో కలసికట్టుగా జీవించేలా చేయడమెలా? ఇది, ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న మహా సవాళ్లలో ప్రధానమైనది. మత సంబంధమైన అధిక సంఖ్యాక వాదం ప్రాతిపదికన పశ్చిమాసియా, దక్షిణాసియాలలో జాతి–రాజ్యాల ఏర్పాటు, ఐరోపా, ఉత్తర అమెరికా దేశాలకు క్రైస్తవేతరుల వలసలు తీవ్ర కలహాలు, తరచు హింసాత్మక ఘర్షణలకు కారణమయ్యాయి. దురహంకారం, ఆధిక్యతా భావన పదే పదే సహనం, పరస్పర అవగాహనపై విజయం సాధిస్తున్నాయి. భిన్న మతాల మధ్య మరింత అవగాహనను పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అమెరికా విద్వజ్ఞుడు థామస్ ఆల్బెర్ట్ హెూవార్డ్ తన పుస్తకం 'The Faith of Others : A History of Interreligious Dialogueలో ప్రేరణాత్మకంగా స్పష్టపరిచారు. హెూవార్డ్ పుస్తకం ప్రధానంగా క్రైస్తవంపై దృష్టిని కేంద్రీకరించింది. క్రైస్తవ ధర్మశాస్త్రజ్ఞులు ఒకప్పుడు తమ మతమే నిజమైన మతమని సునిశ్చితంగా విశ్వసించేవారు. ఆ విషయమై గట్టిగా వాదించేవారు. ఇరవయో శతాబ్దంలో ఈ ధోరణి క్రమంగా మారింది. ఆధ్యాత్మిక అహంకారానికి పేరుబడిన రోమన్ కేథలిక్ చర్చ్ 1960లలో ఇతర మతాలను అంగీకరించడం ప్రారంభించింది. 1964లో పోప్ జారీ చేసిన ఒక ఆదేశంలో 'వివిధ క్రైస్తవేతర మతాల నైతిక, ఆధ్యాత్మిక విలువలను గుర్తించి, గౌరవించాలని' పేర్కొన్నారు. మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించి, ప్రోత్సహించిన ఇద్దరు ప్రముఖ భారతీయుల గురించి హెూవార్డ్ తన పుస్తకంలో విపులంగా రాశారు. వారిలో మొదటి వ్యక్తి మొగల్ చక్రవర్తి అక్బర్. 1952లో ప్రముఖ చరిత్రకారుడు మఖన్‌లాల్ రాయచౌధురి రాసిన 'దీన్ ఇ ఇలాహి : అక్బర్ మతం' అనే పుస్తకం ఆధారంగా అక్బర్ గురించి హెూవార్డ్ రాశాడు. ఆయన ఉటంకించిన ఆ చక్రవర్తి లేఖ ఒకటి నన్ను బాగా చకితుడిని చేసింది. తన సమకాలికుడు అయిన స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖ అది. యూదులు, ముస్లింలను స్పెయిన్ నుంచి బహిష్కరించిన తరువాత ఆ యూరోపియన్ దేశంలో కేథలిక్ క్రైస్తవ మత విశ్వాసాలు, సిద్ధాంతాలలో సంకుచితత్వం పెరగసాగింది. భారత్ నుంచి స్పెయిన్ నేర్చుకోవాలని రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖలో అక్బర్ సూచించాడు. 'ఇక్కడ తాను పుట్టి పెరిగిన, జ్ఞానార్జనకు, స్వీయ జీవన రీతులకు ఆలంబనగా ఉన్న మతాన్ని అనుసరించడంలో కారణాల గురించి ఎవరూ విచారణశీలురు కారు. ప్రతి ఒక్కరూ తమ స్వీయ మత మార్గంలో నడుస్తారు. తద్వారా మానవ మేధ ఉత్కృష్ట లక్ష్యమైన సత్యాన్ని తెలుసుకొనే సాధ్యాసాధ్యాలనుంచి తమకు తాము మినహాయింప బడతారు. ఈ కారణంగా మేము మా దేశంలో అన్ని మతాల ఆచార్యులు, విద్వాంసుల సదస్సులు నిర్వహించి, వారి సునిశితమైన చర్చలు, వివేకదాయక ప్రవచనాలు, ఉజ్వల ఆశంసల నుంచి జ్ఞానవంతులమవుతుంటాము'. మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించిన రెండవ మహెూన్నత భారతీయుడు స్వామి వివేకానంద. అక్బర్‌కు కొన్ని శతాబ్దాల తరువాత జీవించిన వివేకానంద గురించి హెూవార్డ్ సుదీర్ఘంగా రాశారు. 1893లో షికాగోలో జరిగిన సర్వ మత ప్రతినిధి సభలో వివేకానంద ప్రసంగానికి ప్రాధాన్యమిచ్చారు.

తొలుత ఆ సభ లక్ష్యాలను ప్రస్తావించి వివేకానంద ప్రసంగ భాగాలను ఉటంకించారు. వాటిలో మొదటిది : 'సకల ప్రపంచానికి సహనాన్ని, విశ్వజనీనతను బోధించే ఒక శ్రేష్ఠమైన మతానికి చెందినవాడినని నా గురించి చెప్పుకోవడం నాకు ఎంతో గర్వంగా ఉంది. విశ్వ విశాలమైన సహనాన్నే కాక, మేము సమస్త మతాలూ సత్యమైనవే అని ఆమోదిస్తాము. ఈ సమస్త ధాత్రిపైన అసహనానికీ, హింసకు గురి అయిన అన్ని మతాల వారినీ, అన్ని దేశాలకు చెందిన వారిని, వారు శరణార్థులై వచ్చినప్పుడు ఆదరించి, వారికి భద్రత కలిపించిన ఉదారమయమైన మతం మాది అని చెప్పుకోవడానికి నేను గర్విస్తున్నాను'. రెండో ఉటంకింపు మరింత ముఖ్యమైనది: 'మత వైషమ్యం, అంధ విశ్వాసం.

యథా రాజా తథా పోలీసులు

సీనియర్ పోలీస్ అధికారులు పడిన కష్టమంతా వృథా అవుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు పోలీసు అధికారులకు సంబంధించి అవినీతి ఆరోపణలపై వచ్చిన కథనాలపై ఎక్స్ వేదికగా స్పందించారు. యువ అఖిల భారత సర్వీస్ అధికారులకు ప్రభుత్వాలు ఆదర్శంగా ఉండి, వాళ్లకి పని పట్ల నిబద్ధత, ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని నేర్పించాలన్నారు. కానీ 'యథా రాజా తథా పోలీసులు' అన్నట్లు రాష్ట్రంలో పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు. భారాస అధినేత కేసీఆర్ ఆలోచనలతో గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఆ ప్రక్రియలో ఎందరో తెలంగాణ సీనియర్ ఐపీఎస్ పోలీస్ అధికారుల పాత్ర కచ్చితంగా ఉందన్నారు. అలాంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్రాండ్‌కు కొందరి తీరు కారణంగా అవినీతి మకిలి పడితే పోలీస్ అధికారులు పడ్డ కష్టమంతా వృథా అవుతుందన్నారు. ఒక్కసారి ఈ విషయాన్ని తెలంగాణ సీనియర్ పోలీస్ అధికారులు పునరాలోచించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి సూచించారు.

తిరుపతి లడ్డూ వివాదం.. స్పందించిన ఆచార్య సత్యేంద్రే దాస్

అయోధ్య (సెప్టెంబర్ 21) : గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల అవశేషాలను నుంచి తీసిన కొవ్వును వినియోగించారంటూ ఎన్‌డీడీబీ నివేదిక సైతం స్పష్టం చేసింది. దీంతో తిరుపతి లడ్డూ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. అలాంటి వేళ.. ఈ అంశంపై అయోధ్య రామమందిరం ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రే దాస్ శనివారం స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఏడాది జనవరి 22వ తేదీన అయోధ్యలో బాలా రాముడి ప్రాణ ప్రతిష్ట జరిగిందన్నారు. ఆ సమయంలో దాదాపు లక్ష తిరుపతి లడ్డులను తిరుమల తిరుపతి దేవస్థానం అయోధ్యకు పంపిందన్నారు. రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి తరలి వచ్చిన భక్తులకు ఈ తిరుపతి లడ్డూలను ప్రసాదంగా పంచినట్లు తెలిపారు. ఈ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తాము మాత్రం యాలుకల గింజలు పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతోపాటు వేలాది మంది ప్రముఖుల సైతం హాజరయ్యారని పేర్కొన్నారు. మరోవైపు లడ్డూ వ్యవహారంపై కేంద్రం సైతం స్పందించింది. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. స్వయంగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఫోన్ చేసి.. ఈ అంశంపై ఆరా తీశారు. తమకు నివేదిక అందజేయాలని ఈ సందర్భంగా చంద్రబాబుకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా సూచించిన విషయం విధితమే.

కాశ్మీర్‌లో మూడు కుటుంబాల పెత్తనం

ధైర్యసాహసాలతో బులెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయని షా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. 'ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలని మోదీ పిలుపునిచ్చారు.

అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ

తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న కుటుంబంలో పుట్టినప్పటకీ.. ప్రజల కష్టం తెలిసిన వ్యక్తి ఏచూరీ అని.. ఇందిరా గాంధీని రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఏకైక వ్యక్తి అన్నారు. దీన్ని బట్టే సీతారం ఏచూరీ గుండె ధైర్యం ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రశ్నించటమే ప్రజాస్వామ్యం అని నమ్మిన వ్యక్తి ఏచూరీ అని కీర్తించారు. రవీంద్ర భారతిలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు కేటీఆర్, కోదండరాం, తమ్మినేని వీరభద్రం, బీవీ రాఘవులు, మోహన్ కందా, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరికాసేపట్లో ఈ సమావేశానికి హాజరవనుండగా.. కేటీఆర్ తన ప్రసంగం ముగిసిన వెంటనే సభ నుంచి వెళ్లిపోయారు. పదవుల చుట్టూ పరిభ్రమించే ఈనాటి రాజకీయాల్లో స్థిరంగా, సిద్ధాంతం కోసం నిలబడ్డ నాయకుడు సీతారాం ఏచూరి కేటీఆర్ తెలిపారు. ఎప్పుడు ఏ కండువా మారుస్తారో తెలియని ఫిరాయింపుల కాలంలో కడదాకా కమ్యూనిస్టుగా బతికిన ఆదర్శ నేత ఏచూరి మాత్రమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కామ్రేడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీతారాం ఏచూరిని ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. ఓట్ల రాజకీయం వేరు.. ప్రజల రాజకీయం వేరు. మేం ఓట్ల రాజకీయంలో వెనుకబడ్డ ప్రజల కోసం పోరాటంలో మాత్రం ముందున్నాం.. ప్రజల మనసుల్లో ఉన్నామని ఏచూరి చెప్పిన మాట గుర్తుంది. నాయకులుగా, పాలకులుగా ఉండి పోరాడాలంటే తెలియని వారు ఎందరో ఉండొచ్చు. ప్రజలను ఓటు బ్యాంకుగా చూసేవారు మరెందరో ఉన్నారు. కానీ ఉన్నత చదువులు చదువుకున్న ఓ కుటుంబంలో పుట్టి అణగారిన వర్గాల కోసం ప్రశ్నించే గొంతుకగా ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం ఏచూరిది. అది చాలా గొప్ప విషయం. పోరాటాల నుంచి వచ్చిన నాయకులకు ప్రజల కష్టం, నష్టం తెలుస్తుందంటారు.. అలాంటి వారిలో ఏచూరి ఒక్కరే అని బలంగా నమ్ముతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ఏచూరి హుందాతనం భవిష్యత్ నాయకులకు ఒక పాఠం అని చెప్పక తప్పదని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రాజకీయం కోసం అపహాస్యం చేస్తున్న ఈ రోజుల్లో రాజ్యాంగాన్ని త్రికరణ శుద్ధితో నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. ప్రశ్నించడమే ప్రజాస్వామ్యం అని గుండెల నిండా నమ్మిన వ్యక్తి సీతారాం ఏచూరి. పదవులతోనే కీర్తి వస్తుందని అనుకునే వారు కొందరు ఉంటారు. కానీ పదవులు లేకున్నా ఐడియాలజీ, ప్రజా సమస్యల పట్ల అవగాహన, పని చేయాలన్న తపన, నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఆలోచన, నిత్యం కొత్తది నేర్చుకోవాలనే అభిలాష, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలబడేలా చేస్తుందనడానికి ఏచూరి జీవితం ఒక ఉదాహరణగా నేను భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలబడుదాం.. అదే మనందరం ఏచూరికి మనస్ఫూర్తిగా ఇవ్వగలిగే నివాళి అని భావిస్తున్నాను. నమ్మిన సిద్ధాంతం కోసం ఆఖరి వరకు కట్టుబడి పోరాడిన సీతారాం ఏచూరి జీవితం మా లాంటి కొత్త తరం నాయకులకు కూడా ఆదర్శం అని కేటీఆర్ తెలిపారు.

28న ఒకరోజు పర్యటనకు హైదరాబాద్‌కు రాష్ట్రపతి

చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. ముర్ము తన ఒకరోజు పర్యటన సందర్భంగా నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభిస్తారు. శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, జిహెచ్‌ఎంసి అధికారులతో సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్‌ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు.

మూసీ ప్రక్షాళనలో మరో అడుగు

దృష్టి సారించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం పిల్లిగుడిసెలులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మూసీ పరివాహక ప్రాంత నివాసితులకు కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అక్కడ సుమారు 12 వేల ఆక్రమణలున్నట్లు గుర్తించారు. నది ప్రక్షాళనలో భాగంగా 55 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ఇక్కడి ఆక్రమణలను తొలగించేందుకు హైడ్రాకు బాధ్యతలు అప్పగించారు. మూసీని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సీఎం ప్రణాళికలు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇదో మంచి ఉదాత్తమైన కార్యక్రమమని అన్నారు. ప్రజలంతా సహకరించాలన్నారు. నిర్వాసితులకు ఆవాసాలు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఏడుకొండలవాడే చెప్పించాడేమో.. చంద్రబాబు ఇంట్రస్టింగ్ కామెంట్స్

విగ్రహాలను ధ్వంసం చేసే ఎన్నో దుస్సాహాలు చేశారని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. తిరుమల వెంకన్న స్వామితో ఎవరూ ఆటలాడకూడదన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలు అన్నింటిలో తనిఖీలు చేపిస్తున్నామని సీఎం చెప్పారు. కిలో 600 రూపాయలు పైన అమ్మే నెయ్యి 320 రూపాయలకే ఎలా లభించిందని సీఎం ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో వ్యవస్థలన్నిటిని సర్వనాశనం చేశారంటూ జగన్‌పై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. తిరుమల పవిత్రతను కాపాడే అంశంపై వేద పండితులు, మఠాధిపతులతో చర్చలు జరుపుతామన్నారు.

జగన్ ప్రభుత్వంలో అనేక అపచారాలు..

గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయని సీఎం చంద్రబాబు విమర్శించారు. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేకుండా పోయిందన్నారు. నిందితులపై కనీసం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇలా ఒక్కటని కాదు.. నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదని సీఎం అన్నారు. నాడు ప్రజల సెంటిమెంట్స్‌తో ఆడుకున్నారని.. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదని విమర్శించారు. పోలవరం, అమరావతి నాశనం చేసి.. వాటిపైనా ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారని జగన్ పాలనా తీరును సీఎం చంద్రబాబు తూర్పారబట్టారు.

అందుకే మాఫియా డాన్..

జగన్ తన సొంత బాబాయి హత్య విషయంలో ఎలా బుకాయించారో.. నేడు ప్రకాశం బ్యారేజీలో బోట్ల విషయంలోనూ అలాగే మాట్లాడుతున్నారని విమర్శించారు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్‌తో పోల్చానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్‌డీడీబీ రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా బుకాయించే వాళ్లను ఏమనాలని ప్రశ్నించారు. రూ. 320 కే కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుందని సీఎం ప్రశ్నించారు. శ్రీవారికి నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటని ప్రశ్నించారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి కదా అని అన్నారు.

ఏడుకొండలవాడే తనతో మాట్లాడించాడేమో..

తప్పు చేసింది కాక.. ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారంటూ జగన్ తీరుపై సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారు. ప్రభుత్వం మారిన వెంటనే తిరుమలను ప్రక్షాళన చేయమని కొత్త ఈవోకు చెప్పానన్నారు. ఆయన అనేక చర్యలు తీసుకున్నారని సీఎం చెప్పారు. లడ్డూ నాణ్యతను పెంచారన్నారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టారన్నారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి నెయ్యి కొనుగోలు చేశారన్నారు. ఈవో టీటీడీనీ ప్రక్షాళన చేశారు కానీ.. ఇవన్నీ బయటకు వచ్చి చెప్పలేదన్నారు. ఇప్పుడు ఆ ఏడు కొండలవాడే తనతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించారేమో అని సీఎం అన్నారు. ఆ దేవుడే తన నోటి నుంచి నిజాలు చెప్పించాడేమోనని అన్నారు. 'ఆ దేవుడే నా నోటి నుంచి నిజాలు చెప్పించాడు. మనం నిమిత్తమాత్రులం మాత్రమే. దేవుడే అన్నీ చేయిస్తాడు. టీటీడీ విషయంలో నెక్ట్స్ ఏం చేయాలి? ఎలా చేయాలి? అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

ఆయనకెలా సర్టిఫికెట్ ఇస్తారు..

సుబ్బారెడ్డికి జగన్ ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారని నిలదీశారు. తిరుమల సెట్‌ను ఇంట్లో వేసుకున్నవారిని ఏమనాలని నిలదీశారు. కేరళ గురువాయూర్ టెంపుల్‌లో చొక్కా విప్పి వెళ్లాలని.. అది సంప్రదాయం అని.. అందరూ పాటించాలన్నారు. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయన్న సీఎం.. వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. శ్రీవారి లడ్డూ కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. 1817 నుంచి శ్రీవారి లడ్డూ అక్కడ తయారవు తోందన్నారు. అయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డూ తయారు చేయాలని చూశారని.. కానీ సాధ్యం కాలేదన్నారు. రోజూ మూడుసార్లు పరీక్షలు చేశామని ఎవరిని మభ్యపెడు తున్నారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ ఏడు కొండలను.. రెండు కొండలు అన్నాడని.. అప్పుడు పోరాడామని సీఎం చెప్పారు. అమరావతిలో రూ. 250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదామని భావిస్తే.. దానిని కుదించారన్నారు.

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సంపూర్ణ బంద్

- ఆదివాసి హక్కుల పోరాట సమితి దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్

Shot on realme 8 Pro 108MP
2024.09.21 13:44

కొము రం భీం సెప్టెంబర్ 21,తెలంగాణ ముచ్చట్లు : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసుల పిలుపుమేరకు సంపూర్ణ బంద్ శాంతియుతంగా విజయవంతం అయింది ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ పాల్గొని బంద్ కార్యక్రమాన్ని వివిధ సంఘాల నాయకులతో కలిసి సంపూర్ణ బంద్ నిర్వహించారు , ఈ రోజున ఆసిఫాబాద్ పట్టణం వారసంత కావడంతో బంద్ ప్రభావం మరింత ప్రాముఖ్యత కలిగింది పట్టణంలోని అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలు అన్ని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు అనంతరం తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయకుమార్ విలేకరులతో మాట్లాడుతూ జైనూర్ లో ఆదివాసి మహిళా పై అత్యాచారం మరియు అత్యాయత్నం ఘటన కావడం చాలా బాధాకరమని ఆ నిందితుడికి వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టులో వేసి వెంటనే ఉరిశిక్ష వేయాలని లేకుంటే ఆదివాసి సంఘాలతో ఆదివాసి ప్రజలతో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని తెలిపారు ఆదివాసి చట్టాలను 1/70 , పెస ఆక్ట్, మరియు ఆదివాసి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని 1970 తర్వాత వచ్చిన గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు పంపించాలని ఆదివాసి భూములను కబ్జా చేసి పట్టాలు పొంది వారందరిని చర్యలు తీసుకొని తిరిగి ఆదివాసులకు భూములను అప్పగించాలని మరియు వివిధ ఆదివాసి హక్కులను చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుంటే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో గోండ్వాన ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆత్రం రాజ్ కుమార్ , గోండ్వాన ఫౌండేషన్ చైర్మన్ సిడం తిరుపతి, తుడుం దెబ్బ జిల్లా నాయకులు మడపచి భీంరావ్, చాహకటి రామ్ కిషన్, చాహకటి బాలులు పాల్గొన్నారు.

తిరుమల వెంకన్న లడ్డు పై దూమారం

- దోషులను కఠినంగా శిక్షించాలి

- తెలంగాణ టీ డి పి ప్రచార కార్యదర్శి జె. దశరథ్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 22 : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరు పతి స్వామివారి ప్రసాదంకు ఒక ఇండియాలోనే కాకుండా దేశవిదేశాల్లో ఆయొక్క ఆది దేవుని ప్రసాదానికి ఉన్న ప్రత్యేకత అంతాఇంతా కాదని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గతప్రభుత్వం కాసులకు కక్కుర్తిపడి జంతువుల కళేబరాలను నుండి తీసిన కొవ్వొత్తి నిండిన ఆయిల్ ను వాడడం ఎంతవరకు కరెక్ట్ అని దశరథ్ పేర్కొన్నారు.%ఎ%గత సంవత్సరం టీ టీ డి చైర్మన్గా ఉన్న వై వి సుబ్బారెడ్డి ఉన్న సమయంలోనే టెండర్లకు బిట్స్ వేసే ఆపార్టీకి విదేయులకు దాదాపు 1000.కోట్లకు బిట్స్ పిలిచిన టెండర్ లకు పెద్దమొత్తంలో బిట్స్ వేయించి ఆకాస్త టెండర్లను ఏకాంతంగా పెద్ద ఎత్తున పెంచి వేసే దానిని ఏకంగా 1500 వందల కోట్లకు పెంచారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకుడు దశరథ్ గుర్తు చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానము విజిలెన్స్ అధికారులు కొందరు వైవీ సుబ్బారెడ్డి మీద స్వామి భక్తి చూపారని దశరథ్ అన్నారు. దేశవిదేశాల్లో ఉన్న వెంకటేశ్వరుని భక్తులకు వై యస్ జగన్ మోహనరెడ్డి వెంటనే ఈ సంఘటన పట్ల స్పందించక పోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందని దశరథ్ పేర్కొన్నారు దీంట్లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ముడుపులు చెల్లించుకున్నట్లు అనుమాన%శీ%గా ఉంది అంటూ దశరథ్ అన్నారు దేశవిదేశాల్లో మన తెలుగు వారి రాష్ట్రాల పై దేశవిదేశాల్లో భక్తి భావాన్ని దెబ్బ తీసే విధంగా ఉంది అని దశరథ్ పేర్కొన్నారు ఈ సంఘటనపై తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వెనువెంటనే విచారణకు ఆదేశించార నీ ఈసందర్భంగా ఆయన చంద్రబాబు నాయుడు గారి నీ కొనియాడారు.

టీబీ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించడమే ప్రభుత్వ ధ్యేయం

-టీబీ అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ఇంపాక్ట్ ప్రోగ్రాం అధికారి : డి. శ్రీనివాస్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
AYUSHMAN AROGYA MANDIR

కరీంనగర్ (బోయినపల్లి) తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం టీబీ అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ఇంపాక్ట్ ప్రోగ్రాం అధికారి దండుబోయిన శ్రీనివాస్ అధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా బోయినిపల్లి, కోరెంఆరోగ్య ఉపకేంద్రాల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీబీ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రపంచంలోనే అధిక సంఖ్యలో కేసులు మన ఇండియాలోనే నమోదు అవుతున్నాయని, తద్వారా మరణాల సంఖ్య కూడా అధికంగా ఉన్నాయని, టీబీ అనే మహమ్మారని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేసిందని, అందులో సిరిసిల్ల జిల్లా కుడా ఒకటని అన్నారు. అయితే టీబీ బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టీబీ చాంపియన్ గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి,వారి ద్వారా వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుక, సూపర్వైజర్లు శశి కుమార్, హేమలత, ఏఎన్ఎం ఉషాదేవి, శ్యామల, వసంత, సరిత, మంజుల, వరలక్ష్మీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కుటుంబంలో కలహాలు తలెత్తి

బావిలో దూకి తల్లికూతురు ఆత్మహత్య

- మహిళ మృతదేహం లభ్యం

- బాలిక మృతదేహం కోసం తీవ్రంగా శ్రమించిన గజఈతగాల్లు

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు : బెజ్జంకి,కుటుంబంలో కలహాలు తలెత్తి మనస్తాపంతో తల్లికూతురు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. జనాగం జిల్లా తరిగొప్పుల గ్రామానికి చెందిన సాంబారి రాజేశ్వర్ స్థానిక పెట్రోల్ బంకులో పని చేస్తూ భార్య శారదా(35), కూతురు స్పందన(14), కుమారుడు రఘువరన్(09) తో కలిసి మండల కేంద్రంలో అద్దె ఇంటిలో జీవనం సాగిస్తున్నాడు.గురువారం రాత్రి కుటుంబంలో కలహలు తలెత్తాయి. మనస్తాపానికి గురైన మహిళ తన కూతురు,కుమారుడుతో కలిసి బావిలో దూకి ఆత్మహత్యయత్నాకి పాల్పడడానికి వెళ్లింది. తల్లికూతురు ఇద్దరు బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన కుమారుడు ఇంటి వద్దకు పరుగెత్తుకు వచ్చి చుట్టుపక్కల వారికి సమాచారం అందించాడు. చుట్టుపక్కల వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది గాలింపు చేపట్టి మహిళ మృతదేహన్ని వెలికితీశారు. బాలిక మృతదేహం కోసం తీవ్ర గాలింపు చేపట్టిన లభ్యమవ్వలేదు.ఇతర ప్రాంతం నుండి వచ్చిన గజ ఈతగాల్ల సహయంతో ఎట్టకేలకు బాలిక మృతదేహం వెలికి తీశారు.పోస్ట్ మార్టం నిమిత్తం పోలీసులు సిద్దిపేట ప్రభుత్వాసపత్రికి తరలించారు.మృతురాలి తల్లి వడ్నాల రాజవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

చింతకుంట గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లోకలిపే ఆలోచనలు విరమించుకోవాలి

- కొత్తపెల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ విజ్ఞప్తి

కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21 : పేద బడుగు బలహీన వర్గాలు కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న చింతకుంట గ్రామ ప్రజలపై అన్ని రకాలుగా కార్పొరేషన్ లో కలవడం ద్వారా అన్ని రకాల పనులతో పాటు అభివృద్ధి కుంటుపడుతుందని కార్పొరేషన్ లో కలిపే ప్రక్రియను మానుకోవాలని ఇప్పటికే కార్పొరేషన్ లో కలిసిన గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చింతకుంటలాంటి గ్రామాన్ని కలపడం ద్వారా ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని చింతకుంట గ్రామంలో దాదాపు 500 పైగా ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఉపాధి లేకుండా అవుతుందని ప్రజలకు అన్ని రకాలుగా భారం అవుతుందని చింతకుంట గ్రామ ప్రజలు కార్పొరేషన్ కలిపే దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ విలీనం చేయాలని ప్రభుత్వానికి పంపిన సిఫార్సులు వెనక్కి తీసుకునే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

బహుజనుల దార్శనికుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

V SRI MEDICAL & GENERAL STORES
XEROX

కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21 : కొండా లక్ష్మణ్ బాపూజీ అణగారిన వర్గాలకు భీష్మ పితామహుడని, బలహీన వర్గాలకు బాపూజీ ఆశా జ్యోతి లాగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. శనివారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన తొలి తరం ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల స్పూర్తిదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కి బిజెపి జిల్లా పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్టు చెప్పారు. నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని ఎదిరించి హైదరాబాద్ సంస్థానపు పోరాట ఉదృత స్వభావాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజి అని అన్నారు. నేడు దేశంలోనే అత్యున్నత పారిశ్రామిక ప్రాంతాలుగా విలసిల్లుతున్న హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్లు బాపూజీ దూర దృష్టికి దర్శనికతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకం లాంటిదన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులువాసల్గిలపు రమేష్, మాజీ ఎంపీపీ వాసల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, దండు కొమరయ్య, ఎడమ సత్యనారాయణ రెడ్డి, వంగలపవన్, ప్రవీణ్ , అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ , మాసం గణేష్ , కైలాస నవీన్, రాజు , సంతోష్ , లతోపాటు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , నాయకురాలు వరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

హైదరాబాద్ సెప్టెంబర్ 22తెలంగాణ ముచ్చట్లు : పద్మశాలి ప్రజా సంఘం ముషీరా బాద్ ఆధ్వర్యంలో ఈరోజు మూడు తరాల ఉద్యమకారుడు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి కార్యక్రమం అశోక్ నగర్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన సేవలు, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను స్మరిస్తూ ఆయన ఆశయ సాధనలు కృషి చేస్తామని నాయకులు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్, యువ నాయకులు ముఠా జయసింహ ఎం ఎం శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ నాయకులు గుర్రం శంకర్, జాన్ కెనడి, అభిషేక్ కనిడి, పురుషోత్తం మారిశెట్టి నర్సింగ్ రావు బాబ్జి, గుండు జగదీష్ సురేష్ కుమార్ తెలంగాణపద్మశాలి సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్ పద్మశాలి ప్రజా సంఘం ముషీరాబాద్ నియోజకవర్గం నాయకులు, ఎయిర్టెల్ రాజ్, పున్న సత్యనారాయణ, బల్లా ప్రశాంత్, మార్గం అమర్ కుమార్, చింతకింది వంశీ గంట్యాల ప్రభాకర్, బోనం ఊర్మిళ, బొట్టు శ్రీనివాస్, జిల్లా బిక్షపతి, తాటిపాముల యాదగిరి, సిద్ధం బాబురావు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడాలి

- శ్రీవారి లడ్డూ వ్యవహారం పై భాద్యులపై చర్యలు తీసుకోవాలి

- పురోహితులు : దూస భాస్కర్

కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21 : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పురోహితులు దూస భాస్కర్ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో లడ్డూ ప్రసాదం వ్యవహారం పై బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ వైకుంఠంగా పిలువబడే తిరుమల క్షేత్రం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకున్న అనంతరం ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాద తయారీలో జంతువుల కొవ్వు,ఇతర పదార్థాల వినియోగించినట్లు ల్యాబ్ టెస్ట్ ద్వారా బహిర్గతం కావడం ఆ స్వామి వారిని దర్శించుకునే కోట్లాది హిందువుల మనోభావాలను, హక్కులను అప్పటి పాలకమండలి పూర్తిగా దెబ్బతీయడం గా భావిస్తూ,అపవిత్రమైన నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టు సంస్థపై,అప్పటి పాలకమండలి, చైర్మన్ పై పూర్తి విచారణ చేపట్టి కోట్లాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల విశ్వాసాలను, హక్కులను కాపాడాలని,శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడాలని ప్రముఖ పురోహితులు దూస భాస్కర్ కోరారు.

యుద్ధప్రాతిపదికన రహదారి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

-దుమ్ము,ధూళితో ద్విచక్ర వాహనదారుల తీవ్ర ఇబ్బందులు

- సీపీఎం పార్టీ మండల శాఖ డిమాండ్



ఉమ్మడి కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లిమండలం కొదురుపాక- కరీంనగర్ కు వెళ్లే రహదారి వెంకట్రావుపల్లి గ్రామ చివరన రోడ్డు మరమ్మత్తులు మధ్యలోనే కాంట్రాక్టర్ పూర్తి పనులు చేయకుండా వదిలేశారని, తారు రోడ్డుతో మరమ్మత్తులు చేపట్టి ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని సీపీఎం పార్టీ మండల శాఖ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రధాన రహదారి పై నిత్యం వేలాదిగా భారీ వాహనాలు వెళ్లడం వల్ల మధ్యలో రోడ్డు మరమ్మత్తులు విడిచి పెట్టడం వలన నిత్య%శీ% రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనదారులకు దుమ్ము, ధూళి వ్యాపించడం వల్ల కళ్ళకు ఇబ్బంది కలుగుతుందని, ద్విచక్ర వాహనదాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదిగిన మరమ్మత్తులు చేపట్టాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులలు

-సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు : కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వర్ధంతి సందర్భంగా బైపాస్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు సారథ్యం వహించిన గొప్ప ఉద్యమ కారులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి పోరండ్ల రమేష్, అడిచెర్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు కళ్యాణం సత్యనారాయణ, వడ్లకొండ వినయ్, దన్నా సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్, ఇమ్రాన్, తిరుపతి, మూల జైపాల్, గంగుల దిలీప్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష

- సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి జిల్లా సెప్టెంబర్ 21,తెలంగాణ ముచ్చట్లు : శనివారం గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ %ుు% ఏఐసీసీ ఇంచార్జి దీపా దాస్ మున్షీ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి చేస్తున్న కార్యక్రమాల పై నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు (సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు) నిర్వహిస్తున్న గ్రామ స్థాయి మీటింగ్ గురించి ఎమ్మెల్యే మదన్ మోహన్ పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కు వివరించారు. కార్యక్రమం అనంతరం పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి మరియు ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జి దీపా దాస్ మున్షీ కి శాలువ తో సన్మానించారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్.

నిబద్ధత గల పోరాట యోధుడు బాపూజీ

- టీజేఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు : కంతి మోహన్ రెడ్డి

కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21 :తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు,నిబద్ధతగల పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ జనసమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం బాపూజీ వర్ధంతి సందర్భంగా బాపూజీ ఫోటోకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజి నిబద్ధత గల తెలంగాణ స్వరాష్ట్ర పోరాట యోధుడని, ఆయన రాష్ట్ర సాధనలో తన పదవులని తృణప్రాయంగా త్యజించిన మహామనీషి" అని అన్నారు. ఆయన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, మెట్ పల్లి మండలం పద్మశాలి అధ్యక్షులు గూడూరు తిరుపతి, కోరుట్ల నియోజకవర్గ యువజన సమితి ప్రధానకార్యదర్శి మ్యాన సతీష్, నాయకులు వన్నెల శశి కుమార్, రాంపెల్లి శ్యామ్ కుమార్, మీడియా ఇంచార్జీ తరుణ్, మహమ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్, చంద్రు కుటుంబాలను పరామర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 21, తెలంగాణ ముచ్చట్లు : చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలోని బీసి కాలనీకి చెందిన పెద్దపల్లి వెంకటేష్, చెన్నబోయిన చంద్రు ఇటీవలే పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

నేరేళ్ళ భాధితులకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ

కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : సెప్టెంబర్ 21 : రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి నేరెళ్ల బాధితులు సచివాలయంలో ముఖ్యమంత్రి తో భేటీ అయ్యారు. 2017నాటి ఘటనల్లో ఇసుక లారీల వల్ల మనుషుల ప్రాణాలు పోతున్నాయని అడిగినందుకు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగిం చారని బాధితులు ఆరోపించారు. బాధ్యులైన పోలీస్ అధికారులతో పాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీస్ సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని బాధితులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు భాధితులకు న్యాయం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

చేదుర్తిపాడు లో కౌలు రైతుల ఆందోళన

అంగన్‌వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పంచాయితీరాజ్ శాఖ

చేదుర్తిపాడు, తెలంగాణ ముచ్చట్లు: బుడమేరు వరదలలో నష్టపోయిన రైతు, కౌలు రైతులను ఆదుకోవాలని, వరికి 25వెలు రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, పంట నష్టపరిహారాలు ఈ క్రాపింగ్ కౌలు రైతుల పేర్లతోనే నమోదు చేయాలని కోరుతూ నందివాడ మండలం చేదుర్తిపాడు గ్రామంలో ఆందోళన జరిగింది. ఈ ఆందోళనలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలని అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. మొత్తం పెట్టుబడులన్నీ పెట్టారు కష్టపడి సాగు చేసారు. ఈ పంటలన్నీ కొద్ది రోజుల్లో చేతికి రాబోతున్నాయి. ఈ స్థితిలో బుడమేరులో వచ్చిన వరదలు సన్న, చిన్న కారు కౌలు రైతుల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఈ కాలంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. కానీ పంటలకు మద్దతు ధరలు ఏమాత్రం పెరగలేదు. ఆరు కాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, కుటుంబమంతా చెమటలు చిందించి పంటలు వేస్తే, వరదలు వచ్చి పంట మొత్తాన్ని ముంచేశాయి. భూమి స్వభావంతో సంబంధం లేకుండా వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ చేసి, నష్టపరిహారాలు రాయాలి. ఆర్సి భూములలో, ఆన్లైన్లో ఎక్కలేదనో, ఇంకా ఇతర డాక్యుమెంట్స్ లేవని ఈ క్రాప్ చేయడంలోనూ, నష్టపరిహారాల రాయటంలోనూ చాలా లోపాలు జరుగుతున్నాయి. ఒకవైపు ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారులు భూ యజమాని ఇష్టా,ఇష్టాలతో సంబంధం లేకుండా ఈక్రాప్ చేస్తామని, పంట నష్ట పరిహారాలు కూడా కౌలు రైతులకే ఇస్తామని ఒకవైపు చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు భూ యజమాని ఇష్టాన్ని బట్టి ఈ క్రాప్ చేస్తున్నారు. పంట నష్ట పరిహారాలు రాస్తున్నారు. ఇది చాలా అన్యాయం. పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయిన కౌలు రైతులకు కంటి తుడుపుగా ఇచ్చే కనీస నష్ట పరిహారాలు కూడా దక్కనీయకుండా చేయడం అన్యాయం. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం కూడా ఏమాత్రం రైతుల నష్టాన్ని పూడ్చలేవు. కావున క్రాఫ్ ఇన్సూరెన్స్ ను ప్రభుత్వమే చెల్లించి, నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ వచ్చేటట్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్ సి పి రెడ్డి ,చేదుర్తిపాడు గ్రామ సర్పంచ్ శ్రీ బొల్లం వేణు గోపాలరావు , కౌలు రైతులు సిహెచ్. గోపి,నరేష్ , మహేష్ నాగరాజు,బోనం రవి, ఇంకా పలువురు పాల్గొన్నారు

శ్రీ సుగుణ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

కలిదిండి, తెలంగాణ ముచ్చట్లు : కలిదిండిలో శ్రీ సుగుణ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో "ఫ్రెషర్స్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారె రాజమణిఓప్రకటనలో మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు స్వాగతం చెబుతూ సుగుణ కళాశాల కుటుంబంలోకి కొత్తగా అడ్మిషన్ పొందిన వారిని ఆహ్వానించారు. కళాశాల ఫౌండర్ కె. హరినాథ్ (లేట్) ఆశయాలతో స్థాపించిన ఈ కళాశాలను కలిదిండి చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని విద్యార్థులు తమ ఉన్నత విద్యను అభ్యసించడానికి చక్కగా వినియోగించుకోవాలని కళాశాలలోని లైబ్రరీ , లేబరేటరీ, బస్సు సౌకర్యాల అన్ని వసతులను కూడా విద్యార్థినీ , విద్యార్థులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారె రాజమణి. ప్రిన్సిపల్ టి.వి వెంకటేశ్వరరావు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్. పి.అజయ్ బాబు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

ఎస్పీ ఆదేశాల వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించిన అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్

బాపట్ల,తెలంగాణ ముచ్చట్లు : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టూవర్టుపురం గ్రామంలో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించినారు.

వంద రోజుల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కూటమి ప్రభుత్వందే

-రూ 1 కోటి 72 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజచేసినమంత్రి సవితమ్మ

భూమిపూజ కార్యక్రమము

విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు : వంద రోజుల కూటమి ప్రభుత్వం ఇటు రాష్ట్రాన్ని, పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కుతుందని, మంత్రి సవితమ్మ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా గుడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో సి సి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేశారు .అనంతరం సోమందేపల్లి మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కు 32లక్షల నిధులతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ అనంతరం గుడ్డం నాగేపల్లి నుండి సబ్ స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణంకై 1 కోటి 20 లక్షల రూపాయలతో భూమి పూజ చేసిన మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గ మాట్లాడుతూ 100 రోజుల్లో పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎన్నికల్లో ఇచ్చిన హామీల భాగంగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్దిని వేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే మే నెలలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని బకాయిలతో కలిపి మొదటి నెల ప్రతి ఇంటికి వెళ్లి 7వేల రూపాయల పెన్షన్ ను అందజేశామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి పోస్టుల భర్తీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. పేద ప్రజల కడుపు నింపడానికి అన్న క్యా%శీ%టీన్లను పునరుద్ధరించామన్నారుపట్టాదారు పాసుపుస్తకాలు, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ నాయకుల ఫోటోలను తొలగించి ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని మంత్రి సవితమ్మ వివరించారు. కమీషన్ల కోసమే వైసీపీ నేతలు లడ్డూ నాణ్యతలో రాజీపడ్డారుటీటీడీ లడ్డు లో జంతువుల కొవ్వు ఉపయోగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారు పరమ పవిత్రమైన తిరుమలలో ఇంతటి ఘోర అపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజల మనోభావాలతో ఎవరూ చెలగాటం ఆడవద్దు. కూటమి ప్రభుత్వం వచ్చాక టీటీడీ లో ప్రక్షాళన చేస్తున్నామని,. ప్రజల మనోభావాలు గౌరవించకుండా ఆలయ పవిత్రత దెబ్బతీశారని మంత్రి సవితమ్మ తెలియ చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

ఇది మంచి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ

ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు : ఎన్.డీ.ఎ. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులు లో చేసిన, చేస్తున్న అభివృద్ధి గురించి రాష్ట్రం లోని ప్రజలకి వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలని అనుసరిస్తూ, ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వ విధివిధానాలను ప్రజలకి తెలియ చేయాలనే పిలుపు మేరకు ముదినేపల్లి మండలములోని ఎన్.డీ.ఎ.కూటమి నాయకులతో కలసి తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి పిలుపు మేరకు పెదపాలపర్రులో ఈరోజు గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఏం.పీ.డీ.ఓ. మల్లేశ్వరితో కలసి ఇంటింటికి "మన మంచి ప్రభుత్వం" పథకాల గురించి తెలియచేస్తూ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికార సిబ్బంది, గ్రామఉపసర్పంచ్ గన్నమనేని వెంకటేశ్వరరావు , ఎన్.డీ.ఏ.కూటమినాయకులు, కార్యకర్తలు, పెద్దత్తున పాల్గొన్నారు

టిపిసీసీ అధ్యక్షుడిని కల్సిన పలువురు

తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్: ఇటివల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ ని హైదారాబాద్ లోని గాంధీ భవన్ లో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి %ഠ% స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి మరియు వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకుని, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు.వారిలో జఫర్గడ్ పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, జిల్లా పార్టీ నాయకులు గుజ్జరి రాజు,మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య, జఫర్గడ్ మాజీ ఎంపీపీ గాదేపాక అయోధ్య, జిల్లా నాయకులు మండల యాదగిరి,కుల్లా మోహన్ రావు, అన్నెపు అశోక్, బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి రమేష్, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఆదివారం 22 -09- 2024

సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు: సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం ముదినేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది. మండల మొత్తం మీద 64.4 కేజీల ఎలుకల మందును రైతులకు పూర్తి సబ్సిడీపై అందజేశారు. పేరూరు మరియు శ్రీహరిపురం గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు జి. వెంకటమణి మాట్లాడుతూ రైతులందరూ కూడా విధిగా తమ పొలాలు మరియు ఖాళీ ప్రాంతాలలో కూడా ఎలుక బొరియలను గుర్తించి అందులో నూకలు,నూనె మరియు మందుతో కూడిన ఎరను ఉంచి ఎలుకలను సామూహికంగా నిర్మించుకోవాలని మండవల్లి సబ్ డివిజన్ మొత్తానికి కలిపి 89.4 కేజీల ఎలుకల మందు సరఫరా చేయబడినది. అందులో 25 కేజీలు మండవల్లిలో రైతులకు మరియు 64.4 కేజీలు ముదినేపల్లిలో రైతులకు పూర్తి ఉచితంగా ప్రభుత్వం వారు అందించారని తెలియజేశారు. వ్యవసాయ అధికారి బి. వేణుమాధవ్ మాట్లాడుతూ 98 పాళ్ళు నూకలు రెండు పాళ్ల నూనె మరియు రెండు పాళ్ళ మందును శుభ్రంగా కలిపి 10 గ్రాముల పొట్లాలు చేసుకొని ఎలుకలు తిరిగాడే కలుగుల వద్ద ఉంచి ఎలుకలను నిర్మూలించుకోవచ్చని తెలియజేసినారు. రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి చలసాని జగన్మోహన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వారు నూరు శాతం సబ్సిడీపై అందిస్తున్న ఎలుకల మందును వినియోగించుకొని రైతులందరూ తమ పొలాలలో ఎలుకలను నిర్మూలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిపురం సర్పంచ్ పరస విశ్వేశ్వరరావు గారు సింగరాయపాలెం బూరుబోయిన బాలాజీ ఎంపీటీసీ సభ్యులు ఇతర రైతులు పాల్గొన్నారు.

పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు వినతుల స్వీకరణ

అమరావతి :- మంగళగిరి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్ర బాబు నాయుడు శనివారం వినతులు స్వీకరించారు. దివ్యాంగులు, వృద్ధులు, వివిధ సమస్యలతో వచ్చిన బాధితుల నుండి అర్జీలు తీసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న వారికి సాయం అందించారు. భూముల రీ సర్వేలో భూమి కోల్పోయిన వారు, ఆన్ లైన్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎంకు ఫిర్యాదు చేశారు. అన్నక్యాంటీన్, వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి కొంతమంది దాతలు విరాళాలు అందించారు. కాకాని మండలం, తక్కెళ్లపాడుకు చెందిన ఇరుకులపాటి అరుణ తన తల్లిదండ్రుల నుండి సంక్రమించిన భూమిని తనకు ఆన్ లైన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తన సమస్యను పరిష్కరించాలని కోరారు. మైలవరం మండలం, గణపవరం గ్రామానికి చెందిన ఎమ్.శ్రీధర్ తన సమస్యను వివరిస్తూ....తన భార్యపై 3 ఎకరాల 69 సెంట్ల భూమి ఉందని, గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వేలో 60 సెంట్లు తగ్గించి 3 ఎకరాల 9 సెంట్లకు మాత్రమే పట్టాదారు పుస్తకం ఇచ్చి సరిహద్దు రాళ్లు పాతారని ఫిర్యాదు చేశారు. రీ సర్వేలో కోల్పోయిన 60 సెంట్ల భూమి తిరిగి తనకు దక్కేలా చేయాలని విన్నవించారు. రేపల్లె నియోజకవర్గం, కావూరుకు చెందిన ఆవుల విజయమ్మ అనే వృద్ధురాలు వదర బాధితులకు రూ.1 లక్ష, అన్నక్యాంటీన్ కు రూ.10 వేలు, నరసన్నపేటకు చెందిన ముంతా రామకృష్ణ రూ.25 వేలు, నరసింహరాజు రూ.50 వేలు విరాళం అందించారు. వీరికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

నూజివీడును రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలబెడతా

- రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి

- నూజివీడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పార్ధసారథి

నూజివీడు, తెలంగాణ ముచ్చట్లు :నూజివీడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారథి చెప్పారు. నూజివీడులోని ఎం.ఆర్. అప్పారావు కాలనీలో త్రాగునీటి పైపులైన్ల నిర్మాణానికి శనివారం మంత్రి పార్ధసారథి శంఖుస్థాపన చేశారు. ఎన్ .డి. ఏ . కూటమి వంద రోజుల పండుగ కార్యక్రమంలో భాగంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంపై ముద్రించిన స్టిక్కర్ ను ప్రజల ఇళ్లకు వెళ్లి అంటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం గత 100 రోజులల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేసి, వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పాలేరు ను అవుతానని ఎన్నికలకు ముందు మీకు ఇచ్చిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, రాష్ట్రానికే మోడల్ నియోజకవర్గంగా నిలబెడతానన్నారు. నూజివీడు పట్టణం అంతా ఒకేవిధమైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తామన్నారు. ఈ మేరకు టెండర్లు పిలిచామని, నెలరోజుల్లోగా పనులు ప్రారంభిస్తామన్నారు. నూజివీడులో ఎం.ఆర్. అప్పారావు కాలనీ అతిపెద్ద కాలనీ అని, కాలనీ అభివృద్ధి కి అవసరమైన త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజ్, వీధి దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో త్రాగునీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎం.ఆర్. అప్పారావు కాలనీలోని 24 రోడ్లలో 10 రోడ్లలో పైపులైన్ల ఏర్పాటుకు మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన రోడ్లలో కూడా పైపులైన్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. కాలనీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, ఆర్.టి.సి. బస్ సర్వీస్ ఏర్పాటుచేస్తామని, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కాలనీలో ఆసుపత్రి నిర్మాణ పనులు నెలలోగా పూర్తి చేసి వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామిశెట్టి త్రివేణి దుర్గ, మునిసిపల్ కమీషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, డీఈ లక్ష్మీనారాయణ, ప్రముఖులు బర్మా ఫణిబాబు, కాపా శ్రీనివాసరావు , తలపంటి రాజశేఖర్, చెరుకూరి దుర్గాప్రసాద్, మున్సిపల్ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూజివీడు పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి 25వేలరూపాయల చెక్కును మంత్రి పార్ధసారథి కి అందించారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి విరాళం అందజేసిన మహిళలను మంత్రి అభినందించారు.

100 రోజులు పూర్తయిన సందర్భంగా మంచి ప్రభుత్వ కార్యక్రమాలు

గుడివాడ,తెలంగాణ ముచ్చట్లు : సి.యం నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ముఖ్యమంత్రిగా 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము,మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు 11వ వార్డులో సచివాలయం సిబ్బంది మరియు టిడిపి నాయకులు తో కలిసి ఇంటింటికి వెళ్లి వంద రోజుల పరిపాలన అన్న క్యాంటీన్, డీఎస్సీ మీద మొదటి సంతకం,ల్యాండ్ టైటిల్ లెఫ్ట్ రద్దు చేయడం,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల 1000 పెంచడం వంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమం గురించి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదటి రోజే డీఎస్సీ మీద మొదటి సంతకం చేసారని,గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ లెఫ్ట్ రద్దు చేయడం జరిగినదని, ప్రతి అవ్వ తాతలకు వృద్ధులకు వితంతువులకు,వికలాంగులకు అందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల 1000 పెంచి ఇవ్వడం జరిగిందన్నారు.11వ వార్డు టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ మాట్లాడుతూ గుడివాడ నియోజక వర్గం లో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో వందరోజుల పాలనలో ప్రతి నెల ఇంటి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని,గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో 2 అన్న క్యాంటీన్ ను ప్రారంభించి ప్రతిరోజు దాదాపుగా 3000 మందికి అన్న కాంటీన్ ద్వారా టిఫిన్ భోజనం 5 రూపాయలు కి ఇవ్వడం జరుగుతుందన్నారు.వరదలు వచ్చి ఎంతో మంది ఇబ్బంది పాలైతే గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దాదాపుగా ప్రతి రోజు పదివేల మందికి భోజనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.అలాగే ఒకటో తారీకు సెలవు వస్తే ముందు రోజు ఇవ్వాలని నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజు ముందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేయడం జరిగినదన్నారు. ఎంఎల్ ఎ వెనిగండ్ల రాము ముందు చూపుతో ఐ లవ్ గుడివాడ అనే కార్యక్రమం చేపట్టి శానిటేషన్ మరియు డ్రైనేజీ వ్యవస్థ ను క్లీన్ అండ్ గ్రీన్ చేపించడం జరిగిందన్నారు.గుడివాడ నియోజక వర్గ ప్రజల మనలను పొందుతూ ముందు సాగుతున్న వెనిగండ్ల రాము కు వార్డు ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

స్వచ్ఛత ఈసేవపై విద్యార్ధులకు డ్రాయింగ్ చిత్రలేఖనం పోటీలు



A.P. POLLUTION CONTROL BOARD

పెదకూరపాడు,సెప్టెంబర్ 21 :స్వచ్ఛత ఈసేవ,స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛతపై విద్యార్థులకు చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు శనివారం తెలిపారు. పెదకూరపాడులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గుంటూరు వారి సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో 8వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛత ఈసేవ, స్వభావ స్వచ్ఛత.. సంస్కార స్వచ్ఛత లపై వ్యాచరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతల వివరాలను వెల్లడించారు. చిత్రలేఖనం సీనియర్ విభాగంలో షేక్ ఆసిఫా,జి.లక్ష్మీ భార్గవి, రాహీల,ఎం.విజయ లక్ష్మి, జూనియర్ విభాగంలో పి.ఉమాదేవి,షేక్ అఫ్రిన్,షేక్ నౌషిన్,వ్యాసరచన పోటీలలో షేక్ రిహాన,షేక్ అఫ్రిజ,షేక్ ఆసిఫాతబ్సన్,బి. మరియరాణి లు విజేతలుగా నిలిచినట్లు హెచ్ ఎం వెంకటరమణ తెలిపారు.వీరికి ప్రశంసా పత్రాలతో పాటు ప్రోత్సాహక బహుమతులను కూడా అందించనున్నట్లు జన చైతన్ సమితి నిర్వాహకులు వివరించారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

పల్నాడు జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : త్వరితగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో శనివారం ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కింద హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులలో భాగంగా మన ఇల్లు మన గౌరవం అనే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అనే క్యాంపెనింగ్ చేపట్టడం జరుగుతోందని, ప్రజా వేదిక కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. హౌసింగ్ పరిధిలో పేదలకు ఇల్లు కట్టించడంపై అధికారులు 100 శాతం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి స్టేజీలో వార్డ్ అమినిటీ సెక్రటరీ లబ్ధిదారులకు అవగాహన కల్పించడం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఇళ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని, ఎంపీడీవోలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సహకారం అందించాలన్నారు.

ప్రతి ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని, లబ్ధిదారులతో మాట్లాడాలని ఇళ్లతోపాటు మరుగుదొడ్లను కూడా గ్రౌండ్ చేసి నిర్మాణం చేపట్టాలన్నారు. వందరోజుల లక్ష్యం కింద జిల్లాకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని 7707 లక్ష్యం కేటాయించగా, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ్ లో భాగంగా మొదలుకాని ఇళ్ల నిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాలని, సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించాలని, నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మున్సిపాలిటీల్లో ఇంటింటికీ కుళాయి పనులు వేగవంతం చేయండి

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

నరసరావు పేట, తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 21 : అమృత్ పథకం ద్వారా మున్సిపా లిటీల్లో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోఅమృత్ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ పథకం మొదటి విడతలో మంజూరైన రూ.180 కోట్ల పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులలో ఇబ్బందుల్ని పరిష్కరించాలన్నారు. రెండవ విడతకు సంబంధించి రూ.258 కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకూ అమృత్ పథకం ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయగలిగితే 8మున్సిపాలిటీల్లోని దాదాపు 60,000 ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

నేటితో ముగిసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమం

పల్నాడు జిల్లా,తెలంగాణ ముచ్చట్లు సెప్టెంబర్ 21 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు, అంతర్జాతీయ కార్మిక సంస్థ వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో , సార్ట్ యువర్ బిసినేస్ అనే ప్రోగ్రాం ద్వార నూతనంగా వ్యాపారం ప్రారంభించాలనుకున్న యువతీ యువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నేటితో పూర్తి అయినది.

ఈ కార్యక్రమంలో చివరి రోజు భాగంగా వ్యాపారం ప్రారంభించాలనుకున్న యువతీ యువకులకు బ్యాంకుల నుండి రుణాల ఏవిధంగా పొదలి వాటకి కావలసిన ధ్రువ పత్రాలు , నమోదు చేసుకోవలసిన వివరములు మరియు ప్రభుత్వం అందిచే రాయితీ రుణాలు గురించి వారికీ తెలియజేయటం జరిగింది, అలాగే నూతనంగా వ్యాపారం ప్రరంభించే వారికీ ఎదురయ్యే సమస్యలు గురించి వారికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కే సంజీవరావు, మాస్టర్ ట్రైనర్, బాలకృష్ణ రాజు ,హేమాద్రి ,కాలేజీ ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ శ్రీ రాజేంద్రప్రసాద్ మరియు నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీలు

- శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలో నాకాబంది నిర్వహించిన పోలీసులు

తిరుపతి,తెలంగాణ ముచ్చట్లు :తిరుమలలో నిషేధిత వస్తువులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో నాకాబంది నిర్వహణ. అక్టోబర్ 4వ తేదీ నుండి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తిరుమలలో పోలీస్ వారు తీసుకుంటున్న ముందస్తు పటిష్టమైన భద్రతా చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., ఆదేశాల మేరకు తిరుమల అదనపు ఎస్పీ శ్రీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు తెల్లవారుజామున తిరుమలలో నాకాబంది నిర్వహించారు. తిరుమల పోలీసులు, టీటీడీ విజిలెన్స్, రెవెన్యూ, ఎక్సైజ్, ఫైర్, ఫారెస్ట్, బీడీ టీం, డాగ్ స్క్వాడ్, సచివాలయ సిబ్బందిని సమన్వయపరచుకుంటూ పోలీసులు నాకాబంది శోధాలు నిర్వహించారు. స్థానిక బాలాజీ నగర్ లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి, అక్కడ ఉంటున్న ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పరిశీలించారు. అనవసరంగా తిరుమలలో నివాసం ఉంటున్న వ్యక్తులు మరియు సరైన గుర్తింపు కార్డులు లేని 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించి, బైండోవర్ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 వాహనాలను సీజ్ చేసి, తిరుమల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తిరుమలలో నిషేధిత వస్తువులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కట్టడి చేస్తున్నారు.

ఇది మంచి ప్రభుత్వం... ప్రజా ప్రభుత్వం

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

- ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం.... ఇది మంచి ప్రభుత్వం.... ప్రజలు మెచ్చిన ప్రభుత్వం...

అభివృద్ధే నా నినాదం: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతి,తెలంగాణ ముచ్చట్లు: ఇది మంచి ప్రభుత్వం... ప్రజా ప్రభుత్వం అని, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని.... ఇది మంచి ప్రభుత్వం.... ప్రజలు మెచ్చిన ప్రభుత్వం అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వం పలు హామీలను అమలు చేసిందని ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో ప్రజల ముంగిటకు ప్రజావేదిక నిర్వహించి గౌ. ముఖ్యమంత్రి ఇచ్చిన స్ఫూర్తి, ఆదేశాల మేరకు ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం సచివాలయం -2 నందు ఇది మంచి ప్రభుత్వం అనే బృహత్తర కార్యక్రమం ప్రజావేదికను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్థి నాని, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మరియు సంబంధిత అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌ. ముఖ్యమంత్రి గారు అధికారులకు చెబుతూ ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అనేవి రెండు సమాంతరంగా అందాలని, వాటి కొరకు కలెక్టర్లు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి సానుకూల దృక్పథంతో ఉండాలని సూచించారని అన్నారు. దేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద మొత్తంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పలు కేటగిరీల కింద పేదలకు ప్రతి నెల ఒకటో తేదీన ఉదయాన్నే సచివాలయ సిబ్బంది ద్వారా అందించడం జరుగుతోందని, మన జిల్లాలో ఒకటో తేదీననే సుమారు 96 శాతం పైన పంపిణీ చేయడం జరుగుతోంది అని, ఈ నెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లను ఆదివారం ఉందని ఒక రోజు ముందుగానే ఆగస్ట్ 31 ననే అందించి గొప్ప మనసు కలిగిన నిజమైన ప్రజా పాలకుడిగా ఆదర్శంగా మన ముఖ్యమంత్రి నిలిచారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే పలు హామీలు ముఖ్యమంత్రి నెరవేర్చారని అన్నారు. తొలి సంతకం నిరుద్యోగులకు మెగా డిఎస్సీ పై సంతకం చేశారని అన్నారు. మన జిల్లాలో శ్రీసిటీ నందు పలు పరిశ్రమలకు శంఖు స్థాపన, ప్రారంభోత్సవాలు ఈ మధ్యనే చేయడం జరిగిందని తెలిపారు. మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు స్థానిక సంస్థలను బలోపేతం చేయడం కొరకు పంచాయితీలకు నిధులు కేటాయించి బలోపేతం చేశారని, రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున అన్ని చోట్ల గ్రామ సభలు నిర్వహించి గ్రామ అభివృద్ధి విజన్ డాక్యుమెంట్ తయారు చేసిన ఘనత అని, అలాగే మన జిల్లాలో శ్రీహరికోట ను సందర్శించారని తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ గారు విద్యా వ్యవస్థ పటిష్టం చేయుటకు అనేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. తిరుపతి పర్యటనలో మంత్రి లోకేష్ గారు తనకు పాఠశాలలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం, బోధన ఎలా అమలు అవుతుందని పరిశీలించాలని సూచించారని, అదే విధంగా తాను, అధికారులు పాఠశాలలను తనిఖీ చేసి బడి భోజన పథకం అమలును, విద్యా బోధన విధానాన్ని పరిశీలించి పాఠశాల లు చక్కగా పని చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చంద్రగిరి ప్రాంతంలో కూడా పలు పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. తక్కువ ధరకు పేదలకు మంచి నాణ్యమైన ఆహారం అందించడం అన్నా క్యాంటీన్ ల పునరుద్ధరణ ద్వారా చేట్టిన ఒక గొప్ప కార్యక్రమం అని తెలిపారు. హై వేస్ చూస్తే నాయుడు పేటకు వెళ్ళాలంటే గతంలో ప్రయాణం ఎంతో నరక ప్రాయంగా చాలా సమయంలో కూడి ఉండేదని, పలు ఆక్సిడెంట్లు కూడా జరిగేవని, ముఖ్యమంత్రి గారు ప్రాధాన్యత గా సదరు రోడ్డు పనులు త్వరిత గతిన చేపట్టాలని ఆదేశించారని, పనులు శర వేగంగా జరుగుతున్నాయని వచ్చే నవంబర్ 15 నాటికి రోడ్డు పని పూర్తి ఐతుందని తెలిపారు. రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి రోడ్ పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అలాగే ఎమ్మెల్యే గారు తెలిపిన మల్లవరం నుండి చెన్నై రోడ్ కలిపే ఆరు వరుసల హై వే రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్వాక్రా సంఘాలను 30 సం.ల కిందటే ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి దే అని ఆంటు. లక్ పతి దిది అనే కార్యక్రమం దేశ ప్రధాని నిర్వహించిన కార్యక్రమం లక్ష్యం ప్రతి మహిళను లక్షాధికారి చేయాలని అని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లక్షాధికారులు కావాలని అన్నారు. మన పొదుపు సంఘాలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు. ప్రస్తుతం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జిల్లా అంతటా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ పాల్గొని, వారు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కోరారు. టిడ్కో ఇళ్ళ ఏర్పాటుకు సంబంధించి సర్వే డిపార్ట్మెంట్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాకాల గార్మెంట్ ఫ్యాక్టరీ కి సంబంధించి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సచివాలయం ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు ప్రజల ముంగిటకు ఇంటింటికి వెళ్లి వివరించాలని, ఇది మంచి ప్రభుత్వం అని అన్నారు. 100 రోజుల్లోనే ఇన్ని మంచి పనులు చేసిన ప్రభుత్వం, మరి ఇంకా ఎంతో సమయం ఉంది కాబట్టి మరెన్నో మంచి కార్యక్రమాలు చేసే అవకాశం ఉంది అని తెలిపారు. టైలరింగ్ శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్ లు ఇస్తామని తెలిపారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం. చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం. ప్రజలు అందరు వారు మెచ్చి, వారి మనసులోని మాటే పలు చోట్ల ప్రజలందరూ చెబుతున్న మాట ఇది మంచి ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి పలు హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం ప్రారంభించి అండగా నిలుస్తున్నారని, మెగా డిఎస్సీ విడుదల చేయడం, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులను క్లియర్ చేశారని, ధాన్యం కొనుగోలు పెండింగ్ బిల్లులు విడుదల చేశారని, భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు అనేక చర్యలు చేపట్టడం జరిగిందనీ అన్నారు. నకిలీ మద్యం కాకుండా బ్రాండెడ్ మద్యం అక్టోబర్ నుండి అమలులోకి వస్తున్నాయని అన్నారు. తెలుగు గంగ నీరు ప్రతి ఇంటికి అందేలా మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఆమోదంతో జల జీవన్ మిషన్ కింద మంజూరుతో చర్యలు చేపడుతున్నామని అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ విడుదల చేయడం, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పెంపు, అన్నా క్యాంటీన్ ల పునరుద్ధరణ, ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు, ఒకటో తేదీననే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ప్రభుత్వం అని, గత ప్రభుత్వ ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లించి అన్నదాతను ఆదుకోవడం జరిగిందనీ, స్థానిక సంస్థలకు రాష్ట్రంలోని పంచాయితీలకు రూ.1452 కోట్లు జమ చేసి గ్రామ పరిపాలన పంచాయితీ వ్యవస్థకు ప్రాణం పోసారని అన్నారు. విజయవాడ నగరం వరదలతో అతలాకుతలం అయి ప్రజలు విలవిల లాడుతున్న సందర్భంలో మన గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 రోజులు నిద్రాహారాలు మాని బస్సు లో ఉండి ప్రజలను ఒక తండ్రిలా కాపాడుకున్నారు అని అన్నారు. కళాశాలల విద్యార్థులకు డొక్కా సీతమ్మ బడి భోజన పథకం అమలుకు నారా లోకేష్ గారు చర్యలు చేపడుతున్నారని అన్నారు. చంద్రగిరి నందు ఐటి పరిశ్రమ అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటామని ఐటి మంత్రి హామీ ఇచ్చారని, పలు పరిశ్రమలు మన చంద్రగిరి నియోజకవర్గానికి వస్తున్నాయని అన్నారు. ఆరోగ్య భీమా అందరికీ అందేలా చర్యలు చేపట్టారని అన్నారు. మంగళం ఉమ్మడి పంచాయితీ నందు కుట్టు మిషన్ పై శిక్షణ ఇచ్చి వారికి కుట్టు మిషన్లు అందించే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మన ముఖ్యమంత్రి కేంద్రంలో సత్సంబంధాలు కలిగి మన రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీయించెలా నిధులు వచ్చేలా, పనులు పరుగులు తీసేలా పలు చర్యలు తీసుకుంటున్నారని, తన స్వంత పనులకు కాకుండా ప్రజల ప్రయోజనాల కొరకు మాత్రమే తాను కేంద్రంలో ప్రధాన మంత్రి, పలు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వేంకటేశ్వర స్వామి పాదాల చెంత ఉన్న మన తిరుపతి జిల్లాలోని ప్రజల మనోభావాలు దెబ్బతినేలా గత ప్రభుత్వంలోని పలువురు తిరుమల అంశంలో అనేక అవకతవకలకు పాల్పడినారని వాటిపై ముఖ్యమంత్రి తప్పక చర్యలు తీసుకుంటారని తెలిపారు. అన్నా క్యాంటీన్ ను ఆర్టీఓ కార్యాలయం వద్ద త్వరలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. అభివృద్ధే తన నినాదం అని అన్నారు. పలువురు ప్రజలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చాలా మంచి అభివృద్ధి సంక్షేమం అందిస్తున్నారని ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పలు గృహాలను సందర్శించి ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను సచివాలయం సిబ్బంది వివరించి వారి గృహాలకు ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను అతికించి కరపత్రాలను పంచి పెట్టారు. అలాగే ఎమ్మెల్యే తో కలిసి టిడ్కో గృహాల నిర్మాణాల కొరకు స్థల పరిశీలన చేశారు. జిల్లా పంచాయితీ అధికారిణి సుశీల దేవి, ఎంపిడిఓ రమేష్, తిరుపతి అర్బన్, రూరల్ తాసిల్దారులు భాగ్య లక్ష్మి, రామాంజనేయ ులు తదితర అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

సినిమా న్యూస్



ఆంటీ అని పిలిస్తే అవమానకరమా? నిలదీసిన నటి!

ఆంటీ అని పిలవడం తప్పా? అవమానకరమా? ఆ పదానికి ఎందుకు నెగెటివిటీని ఆపాదించారు? దీనికి సమాధానం వెటరన్ స్టార్ జీనత్ అమన్ ని అడగాలి. బాలీవుడ్ లో ఐకన్ గా ఏలిన లెజెండరీ నటి జీనత్ దీనికి ఇచ్చిన వివరణ అద్భుతం. జీనత్ నిరంతరం సోషల్ మీడియాను వ్యక్తిగత బ్లాగ్గా ఉపయోగించడంలో పాపులరయ్యారు. తన ఆలోచనలు, అభిప్రాయాలు తరచుగా విస్మయానికి గురిచేస్తాయి. అయితే ఈసారి ఆమె ఆంటీ ట్యాగ్ని సునాయాసంగా అంగీకరించడం ప్రస్తుతం ఇంటర్నెట్ను షేక్ చేస్తోంది.ఆంటీ అనేది అవమానకరమైన పదం అని ఏ మేధావి నిర్ణయించారు? ఇది కచ్చితంగా నేను అయితే కాదు! అని జీనత్ తన ఇన్స్టాగ్రామ్ లో రాసారు.. అందంగా ఆలోచింపజేసే క్యాప్షన్తో కనిపించింది. జీనత్ తెల్లటి టీషర్ట్ పై ఛాతీ మీదుగా ఆంటీ అని రాసి ఉంది. జీనత్ అమన్ గర్వంతో ఆంటీ ట్యాగ్ని ధరించింది. ఇది అవమానకరమైన పదం అనే భావనను తొలగించే ప్రయత్నం చేసింది. ఆంటీకి నిర్వచనాన్ని పూర్తిగా మార్చింది. మన జీవితాలను సౌకర్యవంతంగా ఉండేలా చేసే సర్వవ్యాప్త వృద్ధ మహిళలు లేకుండా ఎక్కడా ఉండలేమని జీనత్ అన్నారు. ఆమెను ఆంటీ అని పిలవాలని అన్నారు. వాస్తవానికి ఈ ట్యాగ్ ధరించడం చాలా గర్వంగా ఉంది.

క్లోజప్ లో అందాలతో సోఫి

బాలీవుడ్ ప్రేక్షకులను తన అందంతో మెప్పిస్తున్న ముద్దుగుమ్మ సోఫి చౌదరి. కేవలం హీరోయిన్ గానే కాకుండా టీవీ షో ల ద్వార సైతం సోషి ఆకట్టుకుంటూ ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకుంటూ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకునే సోఫి చౌదరి మరోసారి అందమైన ఫోటోలను నెట్టింట షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షాట్ లో సోఫి చౌదరి చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందాల ముద్దుగుమ్మ సోఫి చౌదరి క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది అంటూ నెటిజన్స్, ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం సోఫి సొంతం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మాంచెస్టర్ లో పుట్టి లండన్ లో పెరిగిన సోఫి చౌదరి బ్రిటిష్ గాయనిగా గుర్తింపు దక్కించుకుంది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో సోఫి చౌదరి చదివింది. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో ఉండటంతో పాటు హీరోయిన్ గానూ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అవ్వడం వల్ల సినిమాల్లో ఆఫర్లు వరుసగా వచ్చాయి. అయితే ఎక్కువ శాతం సోఫి ప్రత్యేక పాత్రలు, పాటల్లో మాత్రమే కనిపించింది. గాయనిగా కూడా సోఫి మంచి పేరు దక్కించుకునేందుకు ప్రయత్నించింది అనడంలో సందేహం లేదు. నటన, గాయిని మాత్రమే కాకుండా భరతనాట్యం లోనూ ట్రైనింగ్ తీసుకున్న కారణంగా మంచి డాన్సర్ గా గుర్తింపు సొంతం చేసుకుంది. లండన్ లో నాలుగు సంవత్సరాల పాటు డాన్స్ లో శిక్షణ తీసుకున్న సోఫి అంతర్జాతీయ స్థాయి వేడుకల్లో పలు సార్లు స్టేజ్ షో లు ఇవ్వడం జరిగింది. పాశ్చాత్య శాస్త్రీయ సంగీతం ను నేర్చుకోవడం ద్వారా సింగర్ గా సైతం పలు స్టేజ్ షో లు చేసింది. భారతీయ నటిగా ఈ అమ్మడు 2005 లో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి హిందీ సినిమాల్లో నటిస్తూ అభిమానులను సొంతం చేసుకుంది, అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేయడం ద్వారా ప్రేక్షకులను మెప్పించింది. 42 ఏళ్ల సోఫి చౌదరి ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. అయినా ఇంకా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో కేవలం సినిమాలు మాత్రమే కాకుండా సిరీస్ లు, ప్రత్యేక పాటలు, సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో రచ్చ చేస్తోంది. టీవీ షో ల్లో హోస్ట్ గా, పలు రియాల్టీ షోల్లో కంటెస్టెంట్ గా సైతం సోఫి సందడి చేసింది. సాధారణంగా నాలుగు పదుల వయసుకు చాలా మంది ముద్దుగుమ్మలు కనిపించకుండా పోతారు. కానీ ఈ అమ్మడు మాత్రం ఇతర హీరోయిన్స్ కి తాను విభిన్నం అన్నట్లుగా ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది.

ప్రేమ వ్యవహారంపై శ్రీలీల స్పందన

రాఘవేంద్ర రావు పెళ్లి సందడి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. తెలుగు మూలాలు ఉన్న ఈ అమ్మడు హీరోయిన్ గా కన్నడంలో మొదట ఎంట్రీ ఇచ్చినా టాలీవుడ్ లో ఎక్కువ సినిమాలు చేసింది. ప్రస్తుతం తెలుగు లో బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తోంది. ఈ ఏడాది మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాలో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చిన శ్రీలీల ప్రస్తుతం పవన్ తో కలిసి ఉస్తాద్ భగత్ సింగ్, నితిన్ తో కలిసి రాబిన్ హుడ్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇతర భాషల్లోనూ ఈ అమ్మడి సినిమాల షూటింగ్ జరుగుతున్నాయి. తాజాగా ఒక చిట్ చాట్ లో శ్రీలీల ప్రేమ, పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ప్రేమలో ఉందని, తన సన్నిహితుడితో రిలేషన్ లో ఉందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె మీడియాలో వస్తున్న పుకార్లపై స్పందించింది. తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న వార్తలు అన్నీ పుకార్లే అంటూ కొట్టి పారేసింది. ప్రస్తుతం తన దృష్టి మొత్తం చదువు, సినిమాలపైనే ఉందని చెప్పుకొచ్చింది. చదువు మధ్యలో ఉన్నప్పుడు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టాను. కనుక ఇప్పుడు చదువు పూర్తి చేయాలని అనుకుంటున్నాను. త్వరలోనే తన చదువు పూర్తి చేయనున్నట్లు ఆమె పేర్కొంది. సినిమాల్లో ఎన్ని ఆఫర్లు వచ్చినా చదువు ను మాత్రం అశ్రద్ధ చేయకుండా చదువుతూనే ఉన్నట్లు చెప్పుకొచ్చింది. చదువు, నటన పై తప్ప ప్రస్తుతం తనకు మరే ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. అసలు నాకు ఖాళీ సమయం అనేది లేదు అంది. గత కొన్నాళ్లుగా నా పర్సనల్ లైఫ్ గురించిన శ్రద్ద పెట్టలేదు. కేవలం సినిమాల్లో నటించడం, చదువుకోవడం వరకే నేను చేస్తున్నాను. తప్పకుండా ముందు ముందు మళ్లీ నా పర్సనల్ లైఫ్ కోసం సమయం కేటాయించుకుంటాను. నా జీవితంలో కొన్ని విషయాలకు చాలా ప్రాముఖ్యత ఇస్తాను అందులో ప్రేమ, పెళ్లి ఉంటాయి. కానీ ఇప్పుడు వాటికి సమయం లేదు అంటూ శ్రీలీల తన గురించి మీడియాలో వస్తున్న పుకార్లకు క్లారిటీ ఇచ్చింది. గత ఏడాది బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన శ్రీలీల ఒకానొక సమయంలో అయిదు ఆరు సినిమాల్లో నటించింది. కానీ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సినిమాలు చేస్తోంది. భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని భావించిన గుంటూరు కారం సినిమా నిరాశపరచడంతో ఆమె సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ధమాకా హిట్ నేపథ్యంలో మరోసారి రవితేజ తో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు శ్రీలీల రెడీ అయింది. ఇటీవలే సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. షూటింగ్ ప్రారంభం అవ్వాల్సి ఉన్నా రవితేజ కు ప్రమాదం జరగడంతో ఆలస్యం అయ్యేలా ఉంది.

సమంత కుట్రలు కుతంత్రాలు

సమంత- రాజ్ అండ్ డీకే కాంబినేషన్ గురించి ఇటీవల ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇంతకుముందు ఫ్యామిలీమ్యాన్ 2లో సమంతకు అవకాశం ఇచ్చిన రాజ్ అండ్ డీకే ఆ వెంటనే సిటాడెల్ ఇండియన్ వెర్షన్ %-%హనీబన్నీ%-% కోసం మరో అవకాశం కల్పించారు. సమంతతో భారీ షెడ్యూళ్ల కోసం కలిసి పని చేసారు. ఈ కలయిక బ్లాక్ బస్టర్ కలయిక. %-%హనీ బన్నీ త్వరలోనే స్ట్రీమింగుకి రెడీ అవుతోంది. ఇంతలోనే ఇప్పుడు రాజ్ అండ్ డీకేతో మరో వెబ్ సిరీస్ కోసం సమంత సర్వసన్నాహకాల్లో ఉంది. నెట్ ఫ్లిక్స్ సిరీస్ రక్త్ బ్రహ్మాండ్- ది బ్లడీ కింగ్డమ్ పేరుతో తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. రాజ్ అండ్ డీకే బృందం ఈ సిరీస్ చిత్రీకరణను ఇప్పటికే ప్రారంభించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం, రాజ్ %ఁ ఙఖ% నిర్మాణ సంస్థ %ణ2=% ఫిల్మ్స్ పెట్టుబడులు సమకూరుస్తోంది. రాహి అనిల్ బార్వే , దీర్ఘకాల సహకారి సీతా %=% మీనన్తో భాగస్వామితో కలిసి ఈ సిరీస్ ని తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్ ఆద్యంతం రక్త పాతానికి దారి తీసే పరిస్థితులను తెరపై అద్భుతంగా ఆవిష్కరించనున్నారని సమాచారం. రక్తపాత రాజ్యంలో కుట్రలు కుతంత్రాలు, ద్రోహాలు రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. ఫ్యామిలీమ్యాన్ తరహాలో గ్రిప్పింగ్ స్టోరీతో ఈ సిరీస్ ని నడిపించబోతున్నారు. దీనిలో ఆదిత్య రాయ్ కపూర్, సమంతా రూత్ ప్రభు, అలీ ఫజల్, వామికా గబ్బి తదితర తారాగణం నటిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ ప్రీప్రొడక్షన్ కోసం టీమ్ చాలా కష్టపడింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ప్రధాన నటులు, ఆదిత్య రాయ్ కపూర్ -సమంతా రూత్ ప్రభు తమ పాత్రలను పరిపూర్ణంగా మలుచుకునేందుకు కఠినమైన కత్తి-యుద్ధ శిక్షణను తీసుకున్నారని వెల్లడించారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in